# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 07 సెప్టెంబరు, 2025 | పేజీలు :08


## సైన్స్ మ్యూజియంగా ఓల్డ్ హైస్కూలు



వివరాలు మెయిన్‌లో...

# పకడ్బందీగా ఇఎంఆర్ఎస్ క్రీడా పోటీలు

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 5వ గేమ్స్‌అండ్ స్పోర్ట్స్ సెలక్షన్‌ను ప్రారంభించిన మంత్రి



**ప్రజాపక్షం / కోనరావుపేట:**ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలను పకడ్భందీగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామం లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝాలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ మంత్రి స్థాయిలో నేడు కోనరావుపేట మండలంలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తక్కువ సమయంలో క్రీడా పోటీల నిర్వహణకు మంచి ఏర్పాటు చేసిన అధికారులను సిబ్బందిని మంత్రి అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుండి నేడు 1200 మందికిపైగా విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నా యని అన్నారు. ఇండోర్, అవుట్ డోర్ క్రీడా పోటీలను ప్రణాళిక ప్రకారం పక్కగా నిర్వహించాలని అన్నారు. పిల్లలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా క్రీడా పోటీలు నిర్వహించాలని అన్నారు. నిబంధనల ప్రకారం పోటీలు నిర్వహించాలని అన్నారు. ఏకలవ్య పాఠశాలలలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తాను బాద్యతలు తీసుకున్న తరువాత 740 కోట్ల రూపాయలు గిరిజన గ్రామ పంచాయతీలకు విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వ విప్ కోరిక మేరకు గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి అదనంగా 10 కోట్లు రూపాయలు తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు మంచి విద్యను అందించాలని లక్ష్యంతో గురుకులాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. గురుకులంలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని అనేక మంది కలెక్టర్, ఎస్పీ, లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు వంటి గొప్ప స్థానాలకు ఎదిగారని అన్నారు. దేశ మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం సూచన ప్రకారం పిల్లలంతా కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు. తల్లి దండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, గురుకులంలో ఉపాధ్యాయులు చెప్పే మాటలు పాటించాలని అన్నారు. చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విధ్యార్థులంతా ఉత్సాహంతో పాల్గొనాలని, మన రాష్ట్రం నుండి అధికంగా క్రీడాకారులు ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు ఆడే సమయంలో గెలవడం ముఖ్యం కాదని పాల్గొనడం చాలా కీలకమని,క్రీడల వల్ల విద్యార్థులకుమ ంచి క్రీడా స్ఫూర్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీల సందర్భంగా విద్యార్థులందరికి మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడా పోటీల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరమైనఅన్నిరకాలజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మలావత్ పూర్ణ మాట్లాడుతూ**

గురుకుల పాఠశాలలో చదువుకున్న తాను ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడం జరిగిందన్నారు. మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నా మన నిర్దేశించుకున్న మంచి లక్ష్యం సాధన కోసం కృషి చేస్తే సమాజం మొత్తం మనకు సహకారం అందిస్తుందన్నారు. లక్ష్యం దిశగా మొదటి అడుగు వేయడం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాజు, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాధా భాయి, విద్యార్థిని, విద్యార్థులు ప్రిన్సిపాల్, ఆర్ఎస్ యాదవ్, స్పోర్ట్స్ ఆఫీసర్ పిర్యా నాయక్, పీఈటిలు సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

**ప్రజాపక్షం/కరీంనగర్:**గణేష్ నిబమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభమై న నిమజ్జన కార్యక్రమం శనివారం తెల్లవారు జాము వరకు కొనసాగింది. చి న్న విగ్రహాల నుంచి మొదలు కొని భారీ విగ్రహాలు నిమజ్జనానికి వరుస క్రమంలో తరలి వెళ్లాయి. మానకొండూరు చెరువు, చింత కుంట, కొత్తపల్లి కాలువల వద్ద భారీ క్రేన్ల సాయంతో నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీసు శాఖతో పాటు కరీంనగర్ ము న్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది, రెవెన్యూ శా ఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ స ంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. ఇద్దరు అడిషనల్ డిసిపిలు, ఐదుగురు ఏసీపీలు, 20 మంది సీ ఐలు, 40 ఎస్సైలు, కానిస్టేబుళ్లు కలుపుకొని మొత్తం 867 మంది పోలీసు అధికారులు,ఎన్‌సిసి క్యాడెట్లు, వాలంటీ ర్లు విధులు నిర్వర్తించారు. మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన 750సిసి కెమెరాలతో పాటు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అదనంగా 100సిసికెమెరాలను ఏర్పాటు చే శారు. కంట్రోల్ రూం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని ప ర్యవేక్షిస్తూ ప్ర శాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. నిమజ్జనపాయింట్లను మున్సిపల్ క మిషనర్ ప్రఫుల్ దే శాయ్ శనివారం సందర్శించారు. నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.భక్తులకుఇబ్బందులుతలెత్తకుండా చెత్తా,చెదారం, ప్లాస్టిక్ వస్తువులు, కర్రలను తొలగించినట్లు పేర్కొన్నారు.



**జిల్లాకలెక్టర్,సీపీలకు అభినందనలు తెలిపిన కేంద్ర మంత్రి**

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసినందు కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ క మిషనర్ గౌస్ ఆలం లకు కేంద్ర హోం శాఖ స హాయ మంత్రి బండి సం జయ్ కుమార్ అభినందనలు తె లిపారు.ని మజ్జన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చే సిన జి ల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లతో పాటు, మున్సిప ల్, విద్యుత్, ఆర్ అండ్ బి, శానిటేషన్, ఫిషరీస్ స హా అన్ని శాఖల సిబ్బందికి కేంద్ర మంత్రి అభినందనలు తెలియజేశారు. భక్తుల కొరకు ప్ర సాదాల వితరణ, మం చినీళ్ల కౌంటర్లను ఏ ర్పాటు చేసిన వివిధ సంస్థలు,వ్యాపారుల కు,సంఘాలకుఅభినందనలు తెలియజేశారు.

## నృసింహుడిని దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం / ధర్మపురి:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారిని శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారి దర్శనార్థం దేవ స్థానానికి చేరుకున్న ఆయనను ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం చెప్పేందుకు సిద్ధంగా కాగా మంత్రి అడ్లూరి సున్నితంగా తిరస్కరించారు. తనకు విఐపీ మర్యాదలు చేయవద్దని, స్వామివారి ముందు అందరూ సమానమేనని అన్నారు. సామాన్యుడిలా దర్శించుకోవడమే తనకు ఇష్టమని తెలిపారు.

**బ్రహ్మశ్రీ మహేశ్వర శర్మను సన్మానించిన మంత్రి**



శ్రీ లక్ష్మి నృసింహా స్వామి అనుబంధ దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవతా సప్తాహ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మహేశ్వర శర్మను మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్, ట్రస్ట్ బోర్డు సభ్యులు, వేద పండితులు రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

**నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన**

ధర్మపురి పట్టణంలోని గోదావరి తీరంలో శనివారం జరిగిన గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

## పిట్లంలో వీధి దీపాల ఏర్పాటు

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండలకేంద్రంలో గల ప్రధాన కూడళ్ళలో ఈ మధ్య కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఐమాక్స్ లైట్ల వీధి దీపాలు చెడిపోయాయి. దీంతో వీధి దీపాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నందునా అట్టి వీధి దీపాల ఏర్పాటును మండల ప్రజాపరిషత్ అధికారి రఘు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలోని విద్యాధర్ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో మొరం వేసి పూడ్చివేయించారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి బలరాం, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, జుక్కల్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఇంరోజ్, అద్నాన్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు శనివారం మధ్యాహ్నం అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఇసుక రవాణాను అడ్డుకున్నట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. ట్రాక్టర్లలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులతు లేకుండా ఇసుక తరలిస్తున్నారని తెలుసుకుని అట్టి ఇసుక లారీలను అడ్డుకోగా వారి వద్ద ఎలాంటి అనుమతిపత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసి ట్రాక్టర్లను నిజాంసాగర్ పోలీస్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎంతటి వారైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## వినాయక నిమజ్జన భద్రతకి ఎస్‌డిఆర్‌ఎఫ్..

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ పట్టణంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు చేసిన అధికారులు,స్థానిక గోదావరి తీరం వద్ద రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల స్పందన దళం తో పాటు అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది గోదావరి నిమజ్జనం స్థలం వద్ద ఉన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకునేందుకు విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ జావిద్ అలీ,ఫైర్ మెన్ లు వెంకటేష్‌నరేష్,సాయిచరణ్‌లుఉన్నారు.

## విడిసి ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూ వేలం..



**ప్రజాపక్షం/లోకేశ్వరం ;**లోకేశ్వరం మండల కేంద్రంలో పులి సాయన్న 35వేల రూపాయలు లడ్డును కైవసం చేసుకున్నాడు.లడ్డు విజేతకు విడిసి తరపున ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు.అలాగే 11 రోజులపాటు గణపతి పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన ఉత్సవం లోకేశ్వరంలో ఘనంగా జరిగాయి.గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విడిసిఅధ్యక్షుడు సురేష్,కొందపురం శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి జయసాగర్ రావు,విడిసి సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐడిఓసిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని పలు శాఖల కార్యాలయాలను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ, హౌసింగ్ కార్యాలయాలను సందర్శించి ఆ శాఖల పనితీరును సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలకు సంబంధించి రూపొందించిన నివేదికలు పరిశీలించారు. బాధిత రైతులకు ప్రభుత్వపరంగా సహాయమందేలా పక్కాగా పంట నష్టం వివరాలు పొందుపర్చాలని సూచించారు. భారీ వర్షాలతో సంభవించిన వరదల కారణంగా సిరికొండ, ధర్పల్లి, భీమ్‌గల్, ఇందల్వాయి, వేల్పూర్, వర్ని మండలాల్లో పలు పంట పొలాల్లో ఇసుక మేటలు వేసిందన్నారు. జాతీయ గ్రాణ ఉపాధిహామీ పథకం కింద ఇజిఎస్ కూలీలచే ఈ ఇసుకమేటలు తొలగింపజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఒలు, ఎఇఒలు ఇతర వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇసుక మేటలు వేసిన పంట భూముల వివరాలను ఉపాధిహామీ అధికారులకు అందిస్తే వారు ఇజిఎస్ కూలీలచే ఇసుకమేటలు తొలగింపజేస్తారని పరస్పర సమన్వయంతో రైతులకు ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. ఇజిఎస్ కాంపోనెంట్ కింద అన్ని జిపిల పరిధిలో విరివిగా పనులు గుర్తిస్తూ వాటిని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఒ సాయగౌడ్‌ను ఆదేశించారు. తద్వారా గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరేందుకు అవకాశముంటుందన్నారు. హౌసింగ్ శాఖను తనిఖీ చేసిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. మంజూరి తెలుపబడిన లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని హౌసింగ్ అధికారులనుఆదేశించారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లావ్యవసాయాధికారి గోవింద్, పిడి పవన్‌కుమార్,ఇఇ నివర్తి ఉన్నారు. కాగా నగరపాలక సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సందర్శించారు. కార్పొరేషన్‌లోని వివిధ విభాగాల పనితీరుపై కమీషనర్ దిలీప్‌కుమార్‌తో సమీక్షించారు.నగరపాలకసంస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు.

## 44వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్

### ప్రమాదాలకు కారణాలు అవుతున్నా పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** అసలేఅది జాతీయ రహదారి. ఒకవైపు దూసుకువస్తున్న వాహనాలు, మరోవైపు విచ్చలవిడిగా ఎలాంటి బాధ్యత లేకుండా ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్ అంటూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ మధ్య ప్రీ వెడ్డింగ్ ఫొటో షూట్ శ్రుతి మించుతుంది. ఎక్కడ పడితే అక్కడ వీడియో, ఫొటోలు తీస్తూ పెళ్లిల్లో స్క్రీన్ మీద ప్రదర్శిస్తూ అందిస్తున్నారు. పార్కుల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉండే ఈ షూట్ కాస్త రోడ్డు మీదకు వచ్చింది. రోడ్డు ప్రమాదాలను కారణమవుతున్నాయి. ఇదంతటికి కారణం మన తల్లి దండ్రులని వారి వల్లే ఇలా తయారవుతున్నారని ప్రజలు అంటున్నారు.

## రైతులే విద్యుత్ సిబ్బంది



**ప్రజాపక్షం/భీమ్‌గల్:**ఇటీవల కురిసిన వర్షాలతో పంట పొలాలు దెబ్బ తినడమే కాకుండా విద్యుత్ స్తంబాలు కూడా నేలకొరగడంతో వ్యవసాయానికి కరెంట్ తిప్పలు మొదలయ్యాయి. మండల కేంద్రంలోని కప్పలవాగు అట్లూరు గ్రామాల మధ్య ఉన్న పంట పొలాల్లోకి వరద నీరు చేరి చాలావరకు పంటల్లో ఇసుక మేటలు వేసింది. పంట పొలాల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంబాలు నేలకొరగడంతో పంటలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. సుమారు 15 రోజులు గడుస్తున్నా అధికారులు ఎవరూ స్పందించకపోవటంతో రైతులే విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. ఇందులో భాగంగా కర్రలను, విద్యుత్‌స్తంబాలు మార్చి తమ పంట పొలాలకు కరెంట్‌ను తీసుకొచ్చుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయాలని భీమ్‌గల్ రైతులు కోరుకుంటున్నారు.

## వరసిద్ధి కర్ర వినాయకునికి ఊరేగింపు..



**ప్రజాపక్షం/తానూర్ :**మండలంలోని బోసి గ్రామంలో నిమజ్జనం లేని వరసిద్ధి కర్ర వినాయకుని శనివారం ఊరేగింపును గ్రామస్తులు నిర్వహించారు.ముందుగా వినాయక మండపంలో నిర్వాహకులచే ఉత్తర పూజ హారతిలో,ప్రత్యేక పూజలు,చేస్తున్నప్పుడు అనుకొని అతిథిగా ఒక పిచ్చుక వచ్చి వరసిద్ధి కర్ర వినాయకుని మండపం పైన పూజ జరిగేంత సేపు కూర్చొని స్వామివారిని దర్శిచుకుంది.ఈ వింతను చూసి భక్త జనులందరూ ఆశ్చర్యపోవడం వంతఅయింది.అనంతరం వినాయక మండపం వద్ద లడ్డు వేలంపాటను నిర్వహించారు.ఈవేలంపాటలో అత్యధికంగా వేలం పాట పాడిస్వామి వారి లడ్డును 1,11,000 (ఒక లక్ష 11 వేల రూపాయలకు మునిగి గంగామణి శ్రీకాంత్ రెడ్డి),దక్కించుకోగా,(కండువను 5100రూపాయలకు మాధవరావు) (అక్షర సచిన్,వాస్తవ్యాలు)వేలం పాటలో (మహేశ్వరి సతీష్ పలుకా బల్పం),(గంగోత్రి సాయికుమార్,కాఫీ పిన్ను),వేలంపాటలో పాల్గొని సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉత్తమ్ బాలేరావ్,విడిసి అధ్యక్షుడు బాలజీ వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు నిరాంఘటంగా,సంతోషంగా జరగడానికి సహకరించిన అన్నదాతలకు,సాంస్కృతి కార్యక్రమాల దాతలకు,వంటచార్యులకు,వంట పాత్రలు శుభ్రం చేసిన గుండ్ల లక్ష్మి బృందానికి,దీక్షలో ఉండి,భగవంతుడు దగ్గర సేవ చసిన స్వాములకు,ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ బాధ్యతలు నిర్వహించిన వారికి బోసి గ్రామ ప్రజలకు గణపతి ఉత్సవాలు ముగించుకున్న సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.సాయంత్రం గ్రామాలలో ప్రధాన వీధుల గుండా మేళతాశాలతో,సాంప్రదాయపద్ధంగా,గ్రామస్తులు వరసిద్ధి కర్ర వినాయకుని తోపాటు (చిన్న గణపతి) మట్టి గనఫతిని ఊరేగింపు నిర్వహించి,నిమజ్జనం లేని వరసిద్ధి కర్ర వినాయకుని చెరువు నీళ్లు చల్లి,దీనితపాటు ఊరేగింపు నిర్వహించిన మట్టి వినాయకుని గ్రామస్తులు నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐలు షేక్ జుబేర్,హనుమాన్లు,ఏఎస్ఐలు పోలీసు బందోబస్తును నిర్వహించారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** బాల్కొండ నియోజకవర్గంలోని బాల్కొండ మండల కేంద్రంలో పాండురంగ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లాలోని సుమారు 3౬ పాఠశాల విద్యార్థులకు వ్యాపారవేత్త ఏనుగు దయానందరెడ్డి ట్రస్ట్ ద్వారా స్పోర్ట్స్ మెటీరియల్, స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేసేత కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కావున నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గానికి సంబంధించి జడ్పీహెచ్ఎస్ కిసాన్‌నగర్, మోతె, చేంగల చౌట్‌పల్లి, బషీరాబాద్, కమ్మర్‌పల్లి, కుకునూర్, చిట్టాపూర్ అమీర్‌నగర్, బడాభీమ్‌గల్, పల్లికొండ గ్రామాల పాఠశాలలకు మెటీరియల్స్ అందజేయబడుతుందన్నారు. నాయకులు కార్యకర్తలు తప్పకుండా హాజరు కావలన్నారు. మధ్యాహ్నం 1 గంటలకు సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో జరిగే ఉన్నత విద్యామండలి మాజీ ,చైర్మన్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి సంస్మరణలో పాల్గొంటారన్నారు.

## పిట్లంలో మండలస్థాయి ఎస్‌జిఎఫ్ సెలక్షన్స్

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలో శనివారం పిట్లం మండలస్థాయి ఎస్‌జీఎఫ్ యు/17 మరియు యు/14 బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలకు ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియ పిట్లం మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చిల్లర్గిలో సెప్టెంబర్ 9వ తేదీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి దేవిసింగ్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు వారి బోనాఫైడ్, ఆధార్ కార్డు జిరాక్సులతో ఎంపిక కేంద్రానికి హాజరు కావాలని వారు సూచించారు.

## నిర్మల్‌లో నిమజ్జన శోభయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ పట్టణంలో గణేస్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి.భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన గణనాథుడికి వీడ్కోలు పలికేందుకు,పట్టణంలో వినాయక నిమజ్జక శోభయాత్రను బిజెఎల్పినాయకుడు,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం రోజున ప్రారంభించారు.పట్టణంలోని బుధవార్ పేట్,గాంధీనగర్‌లోని 1,2,3,4వ నెంబర్ల వద్ద ఉన్న గణేష్ మండపాల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే,నిమజ్జన కార్యక్రమాన్ని లాంఛనంగా మొదలుపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భక్తులందరూ శాంతియుత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన శోభయాత్రను నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా,పట్టణ,మండల బిజెపినాయకులు,కార్యకర్తలు,పలువురు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేత..

**ప్రజాపక్షం/తానూర్** :ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల స్థాయిలో ఐదు గురు ఉపాధ్యాయులను శనివారం మండల విద్యాధికారి నరేందర్,చేతుల మీదుగా మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు ఆర్.నరేందర్,(ఇంగ్లీష్),బీమ్ భూషన్ జెడ్పీఎస్ఎస్ కోలూర్,ఆర్.రవీందర్ జెడ్పిఎస్ఎస్ ఝ?రి,అజహరుద్దీన్ ఎంపిపిఎస్ హంగిరుగా,అజయ్ ఎంపిపిఎస్ బొంద్రట్,లను మెమంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎంలు,మల్లన్న,ఎంపీడీవో నసురుద్దీన్,ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్ అంకూస్‌కు ‘ ట్రస్మా’ సన్మానం

**ప్రజాపక్షం/జమ్మికుంట:**ప్రైవేట్ విద్యారంగంలో సాహితి ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పేద విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీతో విద్యను అందిస్తున్న ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్ సేవలను గుర్తించి ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం కరీంనగర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, జిల్లా అధ్యక్షుడు కోరెం సంజీవ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ముసిపట్ల తిరుపతిరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షుడు పుల్లూరి సంపత్‌రావు చేతుల మీదుగా మెమొంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు పేద విద్యార్థులకు అందించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాలమహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జీలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాడె శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలను నియామకం చేశారు. నూతనంగా నియమించిన ఇంచార్జి బాధ్యులు ఈ నెల 8న వారి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని మాలలు పాల్గొని విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జిగా ఇరుకుల్ల యాదగిరి, చొప్పదండికి కునమల్ల చంద్రయ్య, మానకొండూర్‌కు లింగం కుమార్, హుజురాబాద్‌కు జూపాల శ్రీనివాస్‌లను నియమించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాడె శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, జిల్లా నాయకుడు దామెర సత్యం, బొల్లం వెంకటస్వామి, పల్నాటి చంద్రయ్య, రామచంద్రం తదితరులున్నారు.


### సొంతింటి కల నెరవేర్చకపోతే

# దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్** :సింగరేణి కార్మికుల సొంతింటి కలను ప్రభుత్వం, యాజమాన్యం నెరవేర్చకపోతే దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి హెచ్చరించారు. శనివారం ఇందారం 1ఎ గనిలో సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ద్వార సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికులు, యూనియన్లకు అతీతంగా నాయకులు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సొంతింటి పథకంపై సిఐటియు నిర్వహిస్తున్న అభిప్రాయ సేకరణలో భాగంగా ఈనెల 11, 12వ తేదీల్లో నమూనా బ్యాలెట్‌లో కార్మికులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈనెల 15న వాస్తవ లాభాలు ప్రకటించి, 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలనే డిమాండ్ చేస్తూ జిఎం కార్యాలయాల ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. దసరా సమీపిస్తున్నా లాభాల వాటా ప్రకటన చేయకపోవడం గుర్తింపు సంఘాలకు సిగ్గుచేటని విమర్శించారు. గుర్తింపు సంఘాలు వినతిపత్రాలకు పరిమితమయ్యాయని, కార్మిక శ్రేయస్సు కోసం అన్ని సంఘాలను కలుపుకొని పోరాటాలు మళ్లీ ప్రారంభించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, నవీన్, ఐత శ్రీనివాస్, షేక్ షావలి, మొయినుద్దీన్, ఇప్ప నరేష్, వినయ్, సుదీర్ పాల్గొన్నారు.

# వినియోగదారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్** :ఆహార భద్రతా ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఎఫ్ఎస్ఎస్ఎఐ సర్టిఫైడ్ శిక్షకురాలు భార్గవి వ్యాపారులను కోరారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ఎస్ఎం గార్డెన్‌లో ఎంసిఇడి ఆధ్వర్యంలో దుకాణదారులు, హోటల్ నిర్వాహకులకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ఈ సూచనలు చేశారు. ప్రభుత్వం నిషేధించిన రంగులు, సాల్ట్‌ను వాడొద్దని, మంచి నూనెను మూడు సార్లు కంటే ఎక్కువ మరిగించి ఉపయోగించవద్దని ఆమె తెలిపారు. ఆరోగ్యకరమైన పదార్థాలు, నూనెలు వాడటం ద్వారా వ్యాపారం పెరుగుతుందని సూచించారు. హోటల్ సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆహార పదార్థాలకు దూరంగా ఎలుకలు, బొద్దింకల నివారణ మందులు ఉంచాలని చెప్పారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచడం, ఆహార భద్రతా చట్టం2006 గురించి తెలుసుకోవడం తప్పనిసరి అని వివరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నీలం అచ్యుత్ కుమార్, సభ్యులు శ్రీనివాస్, బోర్లాకుంట మహేష్, విజయ్ కుమార్, భాను చందర్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ విద్యార్థులు ఉచిత నిర్ధారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ పిలుపు..



**ప్రజాపక్షం/బైంసా రూరల్** :సమగ్ర శిక్ష,ఆలింకో ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ నిర్వహించిన 0 నుండి 18 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాల గుర్తింపు,నిర్ధారణ శిబిరం బైంసా డివిజన్ మండలాల కోసం బైంసా భవిత కేంద్రంలో ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా విలీన విద్యా సమన్వయకర్త ఎన్.ప్రవీణ్ కుమార్,మాట్లాడుతూ,సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ప్రతి సంవత్సరం 0 నుండి 18 సంవత్సరాల వయసు గల దివ్యాంగ విద్యార్థులకు ఉచిత గుర్తింపు,నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ శిబిరాలలో గుర్తించిన వారికి అవసరమైన ఉపకరణాలను ఆలింకో సంస్థ ద్వారా అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ శిబిరాలకు బైంసా డివిజన్‌లోని ఏడు మండలాల నుండి సుమారు 135 మంది విద్యార్థులు హాజరై,నిర్ధారణ చేయించుకున్నారని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.గుర్తించబడిన పరికరాలను త్వరలో అందజేయడం జరుగుతుందని,వాటిని సరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.సుభాష్ మాట్లాడుతూ,బైంసా భవిత విలీన విద్యా కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందిస్తున్నామని,అందులో భాగంగా ప్రతి సంవత్సరం వారికి ఉచిత నిర్ధారణ శిబిరాలు నిర్వహించి,అవసరమైన పరికరాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.అందజేసిన పరికరాలను తల్లిదండ్రులు విద్యార్థులకు చక్కగా వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు.హాజరైన విద్యార్థులు,తల్లిదండ్రులు ఓపికగా ఉండి తప్పకుండా ఆలింకో సిబ్బంది ద్వారా పరీక్ష చేయించుకొని అవసరమైన గుర్తింపు పరికరాలను నిర్ధారణ చేసుకోవాలన్నారు.అదేవిధంగా హాజరైన వారికి చక్కని భోజన ఏర్పాట్లు చేశామని కూడా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బైంసా డివిజన్‌లోని ఏడు మండలాల విలీన విద్యాయ రిసోర్స్ ఉపాధ్యాయులు,ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కొప్పర్తి సురేందర్

**ప్రజాపక్షం / మంచిర్యాల** :తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా కార్యవర్గ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కొప్పర్తి సురేందర్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొప్పర్తి సురేందర్ మాట్లాడుతూ జిల్లాలోని సారథి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని, రాష్ట్ర స్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటాం అని తెలిపారు. కార్యవర్గంలో గౌరవాధ్యక్షుడిగా మామిడ్ల లచ్చన్న, ఉపాధ్యక్షుడిగా వెల్తురు పోషం, ప్రధాన కార్యదర్శిగా గోడిసెల కృష్ణ, సహాయ కార్యదర్శిగా వావిలాల నాగలక్ష్మి, కోశాధికారిగా కొప్పర్తి రవిందర్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సభ్యులుగా ముల్కల్ల మురలి, లావుడ్య రమేష్, కుమ్మరి శ్రవణ్, బిరుపూరి ఆనవాన్,శ్రీనివాస్, సంతోష్, గొల్లపల్లి శిరీష తదితరులు ఎన్నికయ్యారు.

## శునకాల స్వైర విహారం..

**ప్రజాపక్షం/ముధోల్** :మండల కేంద్రంలోని ప్రతి వీధిలో శునకాలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి.శునకాలస్వైర విహారంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.ఒకే చోట 10 నుండి 15 శునకాలు ఉంటూ బెంబేలెత్తిస్తున్నాయి.బయటి వ్యక్తులు ఎవరైనా వస్తే అంతే సంగతులు,గతంలో ఎన్నో మార్లు చిన్న పిల్లలతో పాటు పెద్దలపై దాడి చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.రాత్రి పూట కుక్కల బెడదతో బయటికి రావడానికి ప్రతి ఒక్కరు భయపడుతున్నారు.శునకాలను కట్టడి చేయడానికి గ్రామ పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో అమూల్యమైనవి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్** :ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో అమూల్యమైనవని పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సన్మాన కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ఆత్మీయులు పాల్గొని రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పరీక్షల సహాయ కమీషనర్ వరంగల్ దండనాయకుల పూర్ణచందర్‌రావును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్ణచందర్‌రావు తన సేవలతో విద్యార్థులు, ఉపాధ్యాయ సమాజానికి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక గణాంక అధికారి జాడి దేవాజి, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, మండల విద్యాశాఖ అధికారులు రమేష్ బాబు, వేణుగోపాల్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ.859961

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు శనివారం దేవాదాయ, ధర్మదాయ పరిశీలకుడు పి.సత్యనారాయణ, ఆలయ ఈవో కె.సుధాకర్, ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలె రామారావు సమక్షంలో సాంప్రదాయబద్ధంగా జరిగింది. మొత్తం హుండీ ఆదాయం రూ.859961 వచ్చింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కిషన్‌రెడ్డి, నాగరాజు, గోపాల్‌రెడ్డి, మల్లేష్, ఆలయ అర్చకులు వంశీధరచార్యులు, నవీన్ కుమార్ శర్మ, ఆలయ సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజేందర్‌లతో పాటు శ్రీరామ సేవా సమితి, అన్నపూర్ణసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# 12 నుండి బాలబాలిక బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్రస్థాయి 44వ సబ్‌జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో పాల్గొనడానికి ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలను శనివారం జిల్లా కేంద్రంలోని డిఎస్ఎ క్రీడా మైదానంలో నిర్వహించినట్లు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మానస గణేష్, శ్యామ్ తెలిపారు. ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షులు మానస గణేష కార్యదర్శి శ్యామ్ బాల్ బ్యాడ్మింటన్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు గుర్తింపు తీసుకవస్తూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను జిల్లాలో నిర్వహిస్తూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపడంలో కృషి చేస్తున్నందుకు బాల్‌బ్యాడ్మింటన్ సంఘానికి అభినందనలు తెలిపారు. క్రీడాకారుల జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకరావలన్నారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడకు గుర్తింపు తీసుకవస్తూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలనుజిల్లాలో నిర్వహిస్తూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపడంలో కృషి చేస్తున్నందుకు బాల్ బ్యాడ్మింటన్ సంఘానికి అభినందనలు తెలిపారు.జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా జిల్లా సంఘం కృషి చేస్తుందని రాష్ట్రస్థాయి పటోఈల్లో పతకాలు సాధిస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈనెల 12 నుండి 14 వరకు జాఫర్ గాడ్, జనగాం జిల్లాలో జరిగే 44వ రాష్ట్రస్థాయిసబ్‌జూనియర్ బాలుర, బాలికల, బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, సభ్యులు భాగ్యశ్రీ ఉన్నారు.

## నేడు ఆలయాల తలుపులు మూసివేత

**ప్రజాపక్షం/ఎడపల్లి:**చంద్ర గ్రహణం సందర్భంగా బోధన్ నియోజకవర్గంలోని పలు ఆలయాలను మూసి వేయనున్నారు. ఈ నెల 7న చంద్రగ్రహణం ఉండటంతో ఆదివారం ఉదయం 11:25గంటల నుంచి సోమవారం ఉదయం 7గంటల వరకు ఆలయాలన్నీ మూసి ఉంటాయని ఆలయాల ఈఓ లు తెలిపారు. గ్రహణ సమయంలో ఎలాంటి పూజలు, ఆర్జిత సేవలు నిర్వహించబడవని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. భక్తులంతా ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముఖ్యంగా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం తలుపు ఆదివారం ఉద యం 11:25నిమిషాలకు మూసివేయనున్నట్టు, సోమవారం ఉదయం తలుపులను తిరిగి తెరవనున్నారు.



## ఖుదావంద్‌పూర్‌లో డ్రైనేజీ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం / నందిపేట్ :** ఖుదావంద్‌పూర్ గ్రామంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పదిలక్షల సిసి డ్రైనేజీ పనులను శనివారం నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ప్రారంభించారు. ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు హరీష్, సీనియర్ నాయకులు తుక్కన్న, తాబ్రేష్, పిఏసిఎస్ డైరెక్టర్‌తోట మహేశ్, మాజీ సర్పంచ్ మంగళారపు ధర్మన్న, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి, ఎల్లమ్మగుట్ట ఛైర్మన్ బొమ్మ సందీప్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు గొర్తె రాకేష్, పాకిర్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోజూర్ పోశెట్టి, ముస్తక్, జీకె ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎంపి నిధులు మంజూరు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రానికి వివిధ కుల సంఘ భవనాలకు ఎంపీ నిధులు మంజూరైనట్లుగా ఎల్లారెడ్డిపేట మండల బీజేపి అద్యక్షులు రేపాక రాంచంద్రారెడ్డి పార్టీ పరంగా మీడియాతో తెలిపారు.రెడ్డి సంఘ భవనానికి పది లక్షలు,బండలింగంపల్లి ఎస్సీ కమ్యూనిటి భవనానికి ఐదులక్షలు,బొప్పాపూర్ ఎస్సీకమ్యూనిటికి ఐదులక్షలు,వెంకటాపురం ముదిరాజ్ భవనానికి ఐదులక్షలు,విశ్వబ్రాహ్మణ భవనానికి ఐదులక్షలు,వివిధ కమ్యూనిటి భవనాలకు మొత్తంగా 30 లక్షలు మంజూరు చేసినట్లుగా చెప్పారు. మంజూరు చేసిన కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కు మండల శాఖ తరపున రాంచంద్రారెడ్డి,ఉపాద్యక్షులు దాసరిగణేష్ పలు కమ్యూనిటి సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక మేటలు వేసిన పంట పొలాల పరిశీలన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం బడాబీమ్‌గల్ గ్రామంలో భారీ వర్షాలతో వరద తాకిడి మూలంగా వ్యవసాయ పొలాల్లో ఇసుక మేటలు వేసి పంట నష్టం జరిగిన భూములను ఎంపీడీఓ సంతోష్‌కుమార్, మండల అగ్రికల్చర్ అధికారి లావణ్య, ఉపాధిహామీ ఎపిఓ నర్సయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి రజిత, క్షేత్ర సహాయకులు శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఇసుక మేటలు వేసిన భూములలో ఉపాధిహామీ పథకంలో కూలీల ద్వారా తీయించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనుందని కావున ఈ భూములనుసందర్శించామన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం అంచనాలు తయారుచేసి ఇసుకను తొలగించటం జరుగుతుందన్నారు. బడాభీమ్‌గల్ పద్దమ్మకాడి తండా సికింద్రాపూర్, గోన్‌గొప్పుల, బెజ్జొరా, ముచ్కూర్ గ్రామాల్లో తీవ్రత ఎక్కువగాఉందని భావించి వెంటనే అంచనాలు తయారుచేయాలని ఉపాధిహామీ సిబ్బందిని ఆదేశించారు. ఇట్టి పనిని ఉపాధిహామీ కూలీల ద్వారా చేపడుతామన్నారు.



## తిమ్మాపూర్‌లో లడ్డు వేలం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గత తొమ్మిది రోజులుగా గణనాథుని పూజలు అందుకున్న లడ్డు వేలం వేయడం జరిగింది. తిమ్మాపూర్ గ్రామంలోని గురడికాపు రెడ్డి సంఘంలో లడ్డువేలం జరిగింది. 60వేల25 రూపాయాలకు వేలంలో పాట పాడి కుంట శివారెడ్డి లడ్డును కైవసం చేసుకున్నారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కుంట శివారెడ్డి విదేశాల్లో ఉంటాడని తనకు భక్తిపై చాలా నమ్మకం ఉందని, అందులో వినాయకుడు అంటే చాలా ఇష్టమని తాను ఏ పని చేసినా ముందుగా తన ఇష్టదైవమైన విఘ్నేశ్వరునిపై నమ్మకం ఉంచి విగ్నేశ్వరుని పూజ చేసిన తరువాతనే ఏ కార్యమైనా మొదలు పెడతాడని గ్రామస్తులు తెలిపారు. గత సంవత్సరం కూడా గ్రామంలోని విగ్నేశ్వర మండపం వద్ద వేలం వేసిన లడ్డును కుంట శివారెడ్డి, వేలం పాటలో పాట పాడి లడ్డును తనే కైవసం చేసుకున్నాడని మోర్తాడ్ పిఎసిఎస్ ఛైర్మన్ బద్ధం అశోక్ రె డ్డి తెలిపారు. కుంట శివారెడ్డికి భక్తిపై అపారమైన నమ్మకం ఉందని ఆయన అన్నారు. మోర్తాడ్ పిఎసిఎస్ ఛైర్మన్ బద్ధం అశోక్ రెడ్డి, వినాయక మండలి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా వినాయక నిమజ్జన యాత్ర



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో శనివారం గణనాథుని నిమజ్జన శోభయాత్ర శోభాయమానంగా కొనసాగింది. నిమజ్జనం సందర్భంగా రథాలను పూలమాలలతో, లైట్లతో ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామాలలోని వీధుల గుండా తిరుగుతూ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు 9రోజుల్లో కొన్ని గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించగా శనివారం 11వ రోజు ఎడపల్లి పాత గ్రామం, బ్రహ్మణ పల్లి, అంబం, ఠాణాకలాన్, కుర్నాపల్లి, మంగల్‌పహాడ్, బాపునగర్, ఎమ్మెస్సీ ఫారం, నెహ్రూ నగర్ తదితర గ్రామాలలో వినాయక నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద నిర్వహకులు భారీగా అన్నదానాలు, లడ్డు వేలం పాటలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద లడ్డు వేలం పాటలో భక్తులు పోటీ పడి లడ్డులను దక్కించుకున్నారు. వినాయక నిమజ్జనం రథాల ముందు యువకులు, పిల్లలు చేసిన నృత్యాలు, కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ముత్యాల రమ గట్టీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి మొదలైన శోభాయాత్ర ఆదివారం ఉదయం వరకు కొనసాగింది.

## వినాయకా సెలవికా...



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని అన్ని గ్రామాలో గత మూడురోజులుగా చెరువులు, కుంటల వద్ద గణపతి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి భక్తి శ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేశారు.తొమ్మిది రోజులుగా పూజలు చేసి శోభాయాత్ర యువకులు ఉత్సాహంగా బ్యాండ్‌మేళాతో, డప్పు చప్పుళ్ళతో,మహిళలు కోలాటలు,వివిధ సంస్కృతి మండల కేంద్రంలోని గిద్దచెరువు,రాచర్ల గొల్లపల్లిలోని జక్కుల చెరువు వద్ద ఎక్కువ మంది నిమజ్జనం చేశారు.అధికారులు స్వయంగా పర్యవేక్షించి ప్రశాంత వాతావరణంలో పలు యూత్ సభ్యులు ఘనంగా గణనాథునికి వీడ్కోలు పలికారు.మళ్ళీ సంవత్సరం వరకు అంతామంచి జరగాలని ఆకాంక్షించారు.శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడ్డారు. .గొల్లపల్లిలోని వేణుగోపాలస్వామి మొదటిలడ్డును వేలం నిర్వహింగా 11,116 రూపాయలకు దక్కించుకోగా రెండోలడ్డును గుర్రాలచంద్రమోహన్‌రెడ్డి 3516 రూపాయలకు వేలంలో లడ్డూలను దక్కించుకున్నారు.

## ఎడపల్లి మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి టీచర్లు, స్టూడెంట్స్, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, భారతదేశానికి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**ప్రజాపక్షం/మాక్లూర్:** మండల కేంద్రంలోని 2వ డివిజన్ పరిధిలోని మానిక్‌భండార్ గ్రామంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు ఎవరెవరికి వచ్చాయో ఎవరికి రాలేదో ఎవరికైతే 60 గజాల స్థలం ఉంటుందో వారు ఇందిరమ్మ ఇళ్లకు అర్హులన్నారు. అలాగే అర్హుల దరఖాస్తులు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లామాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ పురుషోత్తంఆధ్వర్యంలో మున్సిపల్ ఫీల్డ్ ఆఫీసర్ జై వీర్, నరేందర్‌రెడ్డి, మానిక్‌భండార్ కాంగ్రెస పార్టీ గ్రామ అధ్యక్షులు టిఎన్‌రెడ్డి మాక్లూర మండల సొసైటీ వైస్‌చైర్మన్ శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఘోరాల ప్రదర్శన

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం, ముగింపు సందర్భంగా నందిని యూత్ ఆధ్వర్యంలో శనివారం అఘోరాల ప్రదర్శన జరిగింది. యువతుల బ్యాండ్ ప్రదర్శన, వింత వింత వేషధారణలో ఆఘోర బృందం విన్యాసాలు చేసి ప్రజలను ఆకట్టుకుంది. చుట్టుపక్కల ప్రజలు పాల్గొని ఆనందించారు. నందిని యూత్ సభ్యులు ప్రదర్శనను మెచ్చుకున్నారు.

## రుణపడి ఉంటాం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** జీపీఓలుగా ఆర్డర్స్ ఇచ్చిన ప్రజాప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు సేవలందిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళుతామని జీపీఓ జిల్లా నాయకుడు సంగేమ్, పృథ్వీరాజ్ అన్నారు. సాయినాథ్, గంగాధర్, సంతోష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# జిఎస్‌టి రేట్ల తగ్గింపులు కొత్త అధ్యాయానికి నాంది

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో ప్రకటించనున్న గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) రేట్ల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతంతో జిఎస్‌టి వర్తించేలా మార్పులు చేపట్టి




ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని తెలిపారు. పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు, జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్‌టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జిఎస్‌టి 12 శాతం, 18 శాతం నుంచి కేవలం 5 శాతానికి తగ్గిందన్నారు. టివిలు, ఏసిలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరాలపై గతంలో ఉన్న 28 శాతం జిఎస్‌టి ఇప్పుడు 18 శాతానికి తగ్గిందన్నారు. దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయని పేర్కొన్నారు. హెల్త్ సెక్టార్‌లో ప్రజలకు ఊరటనిచ్చే విధంగా మార్పులు జరిగాయని, మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జిఎస్‌టి నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపులతో కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్నా ప్రజల మేలు, సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్‌టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు.

## గొల్లపల్లి గణేష్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు గొల్లపల్లి గణేష్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళారామంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును గణేష్‌కు అందించారు. బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులైన గొల్లపల్లి గణేష్ డిప్యూటేషన్ పై ధర్మపురి జెడ్పిహెచ్‌ఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అంతర్జాలంపై గట్టి పట్టున్న గణేష్ బొమ్మలు, పద్యాలు, వ్యాకరణం, వృత్తాలు అంశాలపై కృత్యాధార పరికరాలు సృష్టించారు. తెలుగు భాషా సాహిత్యంపై గణేష్ చేసిన పరిశోధనకు 2022లో డాక్టరేట్ పొందారు. పిహెచ్‌డిలో భాగంగా రుపొందించిన అంశాలతో తెలుగు సాహిత్య అకాడెమి ప్రత్యేక పుస్తకాన్ని ముద్రించింది. అంతేకాకుండా నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ పదేళ్ల క్రితం స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేశారు. ఆయన మిత్రులు ఎన్నారైల సహకారంతో దాదాపు 4వేల మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి కిట్లను పంపిణీ జరిపారు. 15 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ఆయన స్వచ్ఛంద సంస్థ( వుయ్ హెల్ప్ యూ) ద్వారా130 మంది విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలిచారు. గొల్లపల్లి గణేష్ సేవలను గుర్తిస్తూ గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు, దివంగత మాజీ ప్రధాని పివి నరసింహ రావు స్మారక రాష్ట్ర అవార్డుతో సన్మానించారు. కాగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా గణేష్‌ను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే యువకుడు గల్లంతు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గోదావరిఖని లో గణనాథుల నిమజ్జనం గోదావరి నది వద్ద జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం రామగుండం కు చెందిన రాజు అనే యువకుడు గల్లంతు కావడం జరిగిందని, ఇది పూర్తిగా అధికారులు మరియు నిమజ్జన కార్యక్రమం యొక్క నిర్వహకుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని, ప్రభుత్వం విచారణ జరిపి ఈ సంఘటన కు చెందిన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, రాజు కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గోదావరి నది వద్ద ఉన్న రాజు కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకొని అనంతరం ఆయన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ తో కలిసి మాట్లాడుతూ గోదావరి నది వద్ద ఉన్న నిర్వాహకులు గణేష్ నిమజ్జనం చేసే క్రమంలో రాజు అనే యువకుడి ని ఎందుకు రానిచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. నది లో విగ్రహం నిమజ్జనం చేసే సమయంలో రాజు అనే యువకుడి ని రానివ్వకుండా నిలిపి వేసి, నిర్వహకులే విగ్రహం నిమజ్జనం చేస్తే ఈ సంఘటన జరుగకుండా ఉండేదని, కాని నది వద్ద ఉన్న నిర్వాహకుల అవగాహన రాహిత్యం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. నిమజ్జనం చేసే స్థలం నుండి కింది భాగంలో ఉండాల్సిన గజ ఈతగాళ్లు పై భాగంలో ఉండడం వల్ల నది ప్రవాహం లో ఆ యువకుడు గల్లంతు కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనీసం వెంటనే గోదావరి లో ఉన్న బోట్లను సిద్ధం చేయాల్సి ఉండగా, డీజిల్ లేక పోవడం వల్ల బోట్లను పంపలేదని అక్కడ ఉన్న వారు తెలిపారని ఆయన అన్నారు. గల్లంతు ఐన యువకుడు రాజు ఒక వేళ ప్రాణాలతో బయట పడాలని కోరుకుంటున్నామని, కానీ విగత జీవిగా వస్తె మాత్రం ప్రభుత్వం అతని కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా గోదావరి నది వద్ద రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు కలవల జగన్నాథం ఉన్నారు.

## రైతులను కన్నీరు పెట్టిస్తున్న రేవంత్ సర్కార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కాంగ్రెస్ పార్టీ అంటేనే మాసమని గత ఎన్నికల్లో అభయహస్తం పేరిట హామిలనిచ్చి అధికారంలోకి వచ్చినా తర్వాత హామిలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది రేవంత్ రెడ్డి సర్కారని,కేసీఆర్ గారి పాలనలో సంతోషంగా ఉన్న తెలంగాణ రైతాగాం కాంగ్రెస్ పాలనలో అరిగొస పడుతున్నారనీ ,యూరియా కోసం నానా కష్టాలు పడుతున్న పరిస్దితి తెలంగాణ రాష్ట్రంలో నెలకోందనీ,యావత్ తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ పాలన కోరుతున్నరని, మళ్లీ కేసీఆర్ సిఎం అయుతేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నరని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో పాలకుర్తి మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరిమట్ల పెద్ద మల్లేశం, నెరిమట్లశ్రీనివాస్, నెరిమట్లరాయపోషం, మిట్ట రాజయ్య, తీగల స్వామి, బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. ఎన్నికల ముందు 420 హామిలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న హామిలను నేరవెర్చడంలో విఫలం అయ్యారన్నారు. కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్న రైతాంగాం కాంగ్రెస్ పరిపాలన లో అరిగోస పడుతున్నరని యూరియా కోసం రోడ్లపైకి రైతుకు రావాలసిన దుస్దితి ఎర్పాడిందన్నారు. రేవంత్ సర్కార్ రైతులను కన్నీరు పెట్టిస్తున్నరని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డు వెడల్పు పేరిట కక్షసాధింపు చర్యలను స్దానిక ఎమ్మెల్యే చేస్తున్నాడని, క్వాటర్లు ,కట్టడాలు, చిరువ్యాపారుల దుకాణాలు కుల్చడం తప్ప ఇక్కడ చేసింది ఎమి లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో తాము ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ప్రజల మౌళిక వసతుల కోసం 100 కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందని చెప్పారు. కేసీఆర్ పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. స్దానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు చరమగీతం పడుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్కల కోమురయ్య, బండి శ్రీనివాస్,నారాయణదాసు మారుతి, బండి శ్రీనివాస్, చెలకపల్లిశ్రీనివాస్ ,రాజన్న, హుస్సేన్ పాల్గొన్నారు.

## శ్రీమత్స్యగిరింద్ర సన్నిధిలో జిల్లా సివిల్ జడ్జి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలోని శ్రీమత్స్యగిరింద్ర స్వామినీ శనివారం కరీంనగర్ జిల్లా సివిల్ జడ్జి షరిన ప్రశాంత్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ కోరెం రాజిరెడ్డి ఆలయ దర్మకర్తలు అర్చకులు సన్మానం చేసారు.

## పారమిత ప్రధానోపాధ్యాయునికి గురుబ్రహ్మ పురస్కారం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః**నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పరంకుశం గోపికృష్ణకు ప్రతిష్టాత్మక గురుబ్రహ్మ పురస్కారం లభించింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆద్వర్యంలో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ మాజీ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా గోపికృష్ణ పురస్కారం అందుకున్నారని పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు తెలిపారు. గోపికృష్ణ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమ ర్యాంకులు, రెండు ద్వితీయ ర్యాంకులు, ఒక తృతీయ స్థానం, మరొక నాలుగవ స్థానాన్ని విధ్యార్థులు సాధించేలా చేసినందుకు, విద్యారంగానికి విశేష కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా గోపికృష్ణను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టియస్‌వి రమణ, వినోద్ రావు, వియుయం ప్రసాద్, హన్మంతరావు, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కవితతో హరిప్రసాద్ భేటీ

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని వారి కార్యాలయంలో శనివారం బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, ఇతర నాయకులు కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సంధర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించి బిసి ఉద్యమ బలోపేతం, 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వంపై మరింత తీవ్రంగా ఒత్తిడి పెంచాలని కవిత చర్చించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణతో గ్రామస్థాయి వరకు తీసుకుపోవాలని కవిత చెప్పారన్నారు. ప్రతి ఉద్యమానికి ఆయువు పట్టు లాంటి కరీంనగర్ జిల్లాకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు. జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులకు అండగా ఉంటానని, రెట్టింపు ఉత్సాహంతో ముందుకు పోవాలని సూచించారని తెలిపారు.

## గణేష్‌నగర్‌లో లడ్డూ రికార్డు ధర

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిన్న నిమజ్జనం సంధర్భంగా గణేష్‌నగర్‌లోని సిపిఐ ఆఫీసు ఎదురుగా ఉన్న గల్లీలోని గణేష్ సేవా యూత్ లడ్డు వేలం నిర్వహించగా పోటాపోటీగా కొనసాగింది. చివరకు లడ్డు వేలం రూ.1,54,116 ధరకు మ్యాన రోజా శ్రీనివాస్ దంపతులు దక్కించుకున్నారు. ప్రతి ఏడాది లడ్డు వేలం ధర ఇక్కడ భారీ ధర పలుకుతోంది. గత సంవత్సరం రూ.1,25,000 లకు వేలం జరిగిందని గణేష్ సేవా యూత్ సభ్యులు గరిగె రూప్ సాయి, బొల్లి రాహుల్, కొట్ర అజయ్ తెలిపారు.

## నెట్‌బాల్ పోటీలలో ఆల్ఫోర్స్ విద్యార్థి




**ప్రజాపక్షం/రామడుగుః** మండలంలోని గోపాల్‌రావు పేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విధ్యార్తి తాటిపర్తి హర్ష వర్ధన్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరి కాంస్య పతకం గెలుచుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి తెలిపారు. ఈ నెల 17,18,19 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నామకల్ జిల్లాలో అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నెట్ ఆల్ సీనియర్స్ పోటీలలో తాటిపర్తి హర్షవర్ధన్ పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి కాంస్య పతకాన్ని సాధించారని,పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి అల్ఫోర్స్ పాఠశాలల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విధ్యార్థిని అభినందించి మాట్లాడారు. విధ్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే చెప్పండి



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా పొరపాట్లు ఉన్నట్లయితే ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి అదే రోజు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఏపిఓ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సోయబ్, కంప్యూటర్ ఆపరేటర్ ముబీన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం / కాసిపేట : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 2025 రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఎంపిటిసి వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితాలను నోటీసు బోర్డుపై



శనివారం అధికారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, ఎంపిఓ షేక్ సఫ్దర్ అలీ, సీనియర్ సహాయకుడు ఆకుల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## లేగదూడపై చిరుత దాడి.. భయాందోళన

ప్రజాపక్షం/ హాజీపూర్ : మండలంలోని ముల్కల గ్రామ శివారులో మేత కోసం వెళ్లిన లేగదూడపై చిరుత దాడి చేసి చంపింది. ఈ ఘటనతో గ్రామస్తుల్లో భయాందోళన నెలకొంది. మృతి చెందిన లేగదూడ గడ్‌పూర్ గ్రామానికి చెందిన చిప్పకుర్తి ప్రసాద్‌దిగా అధికారులు గుర్తించారు. సమాచారం అందుకున్న అటవీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పాదముద్రలను పరిశీలించారు. అనంతరం దాడి చేసింది చిరుతపులి అని నిర్ధారించి, ఆ ప్రాంతంలో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేశారు. సమీప గ్రామాల ప్రజలు, పశువులను అడవిలోకి పంపకూడదని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనిత సూచించారు. చిరుత సంచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు. సిబ్బంది రాజేందర్, కలీం, రాజుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆదర్శ' విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సరిత



ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్ : ఆదర్శ పాఠశాలల విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా దైద సరిత ఎంపికయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టిజి ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న సరిత కృషిని అధికారులు గుర్తించారు. 2003 డీఎస్సీ ద్వారా ఎస్జీటీగా ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టిన సరిత, 2013లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలల విభాగంలో ఆంగ్ల పిజిటిగా ఎంపికయ్యారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ బోధనతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ వారికి దిశానిర్దేశం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. జిల్లాలో ఐదు ఆదర్శ పాఠశాలలు, మంచిర్యాల, కోటపల్లి, కాసిపేట, దండేపల్లి, మందమర్రి నుంచి ఉత్తమ ఉపాధ్యాయులురాలిగా సరితను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం ఆనందంగా ఉంది. నా కృషికి ఇది గుర్తింపు లభించినట్లయింది. నా భర్త గుల్బం శ్రీధర్ రామగుండం మైనార్టీ గురుకులంలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఎప్పుడూ చేదోడువాదుగా ఉంటూ నా ఎదుగుదలకు తోడ్పడుతున్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచింది అన్నారు. సరిత అవార్డు సాధించిన నేపథ్యంలో పలువురు ఆమెను అభినందించారు.

## పాత్రికేయులకు సన్మానం



ప్రజాపక్షం/ తాండూర్ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కెసి. గుప్తా జయంతి వారోత్సవాల సందర్భంగా తాండూర్‌లోని వాసవి వనిత సింధూర క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. తాండూర్ బస్టాండ్ సమీపంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 107 ఎ కార్పొరేట్ వైస్‌ఛైర్మన్ కె. సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాసవి క్లబ్ సభ్యులు పాత్రికేయులను సత్కరించి, మొక్కలు, జ్ఞాపికలను అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు భోనగిరి చంద్రశేఖర్, వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్, వనిత సింధూర క్లబ్ అధ్యక్షురాలు కేతెట్టి సువర్ణ, కార్యదర్శి కొడిప్యాక మాధురి తదితరులు పాల్గొన్నారు.

## 'ఒక మంచి పుస్తకం కొనుక్కో'

ప్రజాపక్షం/ఆదిలాబాద్: 'చిరిగిన చొక్కైన వేసుకో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో' అని సొంగిడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ అశోక్ విద్యార్థులకు సూచించారు.శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని సొంగిడి పాఠశా ప్రధానోపాధ్యాయులు ఎస్ అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇష్టాంగా చదువుకొని ఉన్నత శికారాలు అధిరోహించాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎన్. సంతోష్, పి. నారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూజలు అందుకున్న వినాయకుల శోభాయాత్ర



ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపూర్ పట్టణంలో ప్రధాన మండపాల వినాయకుల శోభ యాత్ర శనివారం రోజున ప్రారంభమైనది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన మండపాలలో పూజలు అందుకున్న వినాయకులను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు.మండపాల నిర్వాహకులు గణేష్ నిమజ్జనానికి వివిధ రకాల డెకరేషన్లు చేసి వినాయకులను సుందరంగా తీర్చిదిద్దారు.వినాయక శోభాయాత్రలో యువతి యువకులు నృత్యాలు చేస్తూ కోలాటాలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక జగన్నాథ్ చౌరస్తా వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,ప్రధాన వీధుల గుండా వెళ్లే శోభాయాత్రలకు స్వాగతం పలికారు. సుందరంగా తీర్చిదిన్న డెకరేషన్లతో ఉత్సవ విగ్రహాలు అందరినీ అకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛ్నయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.ప్రజలకు అవసరమైన మంచినీటి సదుపాయాన్ని మున్సిపల్, రెవెన్యూ శాఖ వారు ప్రధాన వీధుల గుండా నీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టర్ పరిధిలోని భీమ్ రాజుపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి ఆదేశాల మేరకు పోషణ మాసం కార్యక్రమం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రాజ సులోచన మాట్లాడుతూ పోషకాహారం గురించి అందుబాటులో ఉండే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు తప్పకుండా తీసుకోవాలని గర్భిణీలు, బాలింతలు తల్లులకు చెప్పడం జరిగింది . తదుపరి సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన ,చిరుధాన్యాల ప్రాముఖ్యత ,రక్తహీనత నివారించుట గురించి అవగాహన కల్పించారు.అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసుకోవాలన్నారు.మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను వివరించారు .పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరించారు .ప్రతి ఒక మహిళ రాగులు సజ్జలు కొర్రలు మొదలగు తృణ ధాన్యాలలో మొదలగు తృణధాన్యాలలో ఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు.చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలు బాలింతలు రక్తహీనత ఉన్నవారు వాటిని తీసుకోవాలని పేర్కొన్నారు.

## పాలకుల వ్యతిరేక విధానాలకు పోరాటమే మార్గం

ప్రజాపక్షం/ కేరమేరి : కార్మికులు, ఉద్యోగులు, రైతుల సమస్యలు ఎవరు పాలకులైనా పరిష్కారం కావడం లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. శనివారం కేరమేరిలో ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోందని, అమెరికా ఒత్తిడికి తలొగ్గి పత్తి, పాలు, చికెన్, సోయాబీన్ దిగుమతులు అనుమతించడంతో రైతాంగం దివాలా దిశగా వెళ్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి, ఐకెపి, ఆశా, మధ్యాహ్న భోజన రంగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు యత్నిస్తోందని, గ్రామపంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధానం రద్దు కోరినా పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటికెల ఆనంద్ రావు, అన్నిసేటి రమేష్, తిరుపుల్లా సంతోష్, అంగన్వాడీ, ఆశావర్కర్లు, ఐకెపి వివిఎలు, గ్రామపంచాయతీ వర్కర్లు, ఎండిఎం, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికల పర్వం

ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్/కాగజ్‌నగర్ : సిర్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయి. పెంచికల్‌పేట్, ఎల్లూరు గ్రామాల నుండి బిజెపి, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పొట్టె నారాయణ, పగిడే ఆశన్న, జోడి శ్రీనివాస్, సత్యం, టి లచ్చు, రౌతు తిరుపతి, రాజు, పెంటు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్సీ దండే విఠల్ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దండే విఠల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసి కృషి చేయాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుంది. అన్నారు. పెంచికల్‌పేట్ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ

ప్రజాపక్షం/దహెగాం/చింతలమానేపల్లి:సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు 37 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ లబ్ధిదారులందరూ వచ్చే దసరా నవరాత్రుల్లో ఇండ్ల పనులు ప్రారంభించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పెసరకుంట, మొట్లగూడ గ్రామాలకు నూతన పంచాయతీ భవనాలు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద మంజూరు అయ్యాయని, త్వరలో వాటికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. కల్వాడ ఒడ్డుగూడ మధ్య డబుల్ రహదారి, పిపి రావు కాలనీ సుర్జాపూర్ మధ్య బీటి రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. పంటనష్టం జరిగిన రైతులు ఆందోళన చెందవద్దు అని, అందరికి పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేందర్, ఎమ్మార్వో షరీఫ్, ఎంపీఓ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, మండల అధ్యక్షులు దామోదర్, టిలికం అడ్వైజరీ కమిటి సభ్యులు ప్రభాకర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లంబాడీలపై కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండల కేంద్రంలో లంబాడి జాగ్రుతి నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లంబాడి జాగ్రుతి నాయకులు బానావత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసేయాలని సుప్రీం కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, కాంగ్రెస్ నాయకుడు సోయం బాపురావులపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని లంబాడీల మీద చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్వార్థం కోసం లంబాడీలను టార్గెట్ చేస్తున్నారని సోయం బాబురావు, తెల్లం వెంకటరావులు వేసిన కేసును రిటర్న్ తీసుకునేలా కాంగ్రెస్ పార్టీ వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని లేదంటే 60 లక్షలున్న లంబాడీలు రాష్ట్రమంతటా రాస్తా రోకోలు నిర్వహిస్తామని స్థానిక సంస్థల ఎన్నికలలో లంబాడీలు అంటే ఏమిటో కాంగ్రెస్ పార్టీకి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల జాగ్రుతి నాయకులు బాణావత్ రాములు నాయక్, భూక్య సంతోష్ నాయక్, బాణావత్ రాజు నాయక్, పవర్ ధినేష్, మాలవత్ ప్రేమ్ సింగ్, బాధవత్ శ్రీనివాస్, బాధవత్ సాయికిరణ్ దేవి దాస్ నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూను కైవసం చేసుకున్న గీజా భూమన్న



ప్రజాపక్షం/లోకేశ్వరం: లోకేశ్వరం మండలం ధర్మర గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో 43 వేలకు గిజా భూమ న్న కైవసం చేసుకున్నారు. గ్రామస్తులు భూమన్నకు గణపతి ఆశీస్సులు ఉండాలని కోరుతూ సత్కారం చేశారు. మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ శారదా భాస్కర్ గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

# పేపర్‌మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్న జెకె పేపర్ మిల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం, ఈ విషయమై కలెక్టరేట్ ఎఒ కిరణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి మాట్లాడుతూ పేపర్ మిల్ యాజమాన్యం కార్మికుల భద్రతను విస్మరించి వారి జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. కార్మికుల విజ్ఞప్తులను, ఆందోళనలను పట్టించుకోవడం లేదన్నారు. పరిశ్రమలో జరగాల్సిన కార్మిక సంఘ ఎన్నికలను కూడా యాజమాన్యం నిర్వహించడం లేదని విమర్శించారు. ఈ విషయమై కార్మిక సంఘ నాయకులు, స్థానిక రాజకీయ నాయకులు లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా జెకె పేపర్ మిల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి దివాకర్ పాల్గొన్నారు

## యూరియా కొరత

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** మండలంలోని రైతులకు తీవ్ర యూరియా కొరతతో సతమతం అవుతున్నారు.రైతులు వరి నాట్లు వేసి నేలాలు గడుస్తున్న పొలానికి యూరియా చల్లడానికి మండలంలో యూరియా లభించక పొలాలు ఎర్రగా ఏర్పడి ఎదుగుదల ఆగిపోవడం జరుగుతుంది.మండలానికి అరకొరగా యూరియా వచ్చినప్పటికీ రైతుకు ఒకటి లేదా రెండు బస్తాలు ఇవ్వడం వల్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుంది.పొలంలో వ్యవసాయ పనులు ఉన్నప్పటికీ యూరియా కొరకు రైతులు తిరగడం వల్ల వ్యవసాయపరులకు ఇబ్బందిగా మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడ యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

## జిపివో నియామకాల పట్ల హర్షం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరణలో భాగంగా గ్రామ పాలనాధికారులుగా (జిపివో) నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినట్లు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ తెలిపారు. వారు మాట్లాడుతూ గతంలో ఉన్న విఆర్‌వో వ్యవస్థను రద్దు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.

## పత్తి దిగుమతులపై సుంకాల రద్దు ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** సామ్రాజ్యవాద అమెరికా దేశ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని రద్దు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ పత్తి రైతులను నట్టేట ముంచేందుకు పూనుకున్నదన్నారు. శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ సుంకాల రద్దు జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సంధర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రైతులపై మొసలి కన్నీరు కార్చే నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక చర్యలకు పూనుకుంటున్నారని, టెక్స్‌టైల్ యజమానుల కోరిక మేరకు విదేశీ పత్తిపై సుంకాన్ని రద్దు చేసామనడం అవివేకమన్నారు. మన దేశం నుంచి ఎగుమతి చేసే అన్ని రకాల వస్తువులపై అమెరికా దేశం 25 శాతం నుంచి 50 శాతం టాక్స్ పెంచితే మన కేంద్ర ప్రభుత్వం ఉన్న 11 శాతం టాక్స్ రద్దు చేయడంతో దేశంలోని పత్తిరైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/ముధోల్ :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముధోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ కోరారు.శనివారం మండల కేంద్రంలోని ఆయా కాలనీలలో తిరుగుతూ పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.గ్రామంలో అభివృద్ధితో పాటు స్వచ్ఛ వాతావరణం ఏర్పాటు చేయడం తమ బాధ్యతగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామనారు.అంతే కాకుండా వ్యాపారస్తులు,ప్రజలు పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం నిషేధించి చెత్తను ఎక్కడంటే అక్కడ పడేయకుండా చెత్తబుట్టిలో వేసుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోజు వారిగా ఆయా వీధుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడం,ఇంటింటికి వెళ్తూ చెత్తను సేకరించడం,ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించడం వంటి పలు విధులను చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 6లోగా దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జాతీయ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్(ఎన్ఎంఎంఎస్)పరీక్షకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు అక్టోబర్ 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు.ఈ పరీక్ష తెలుగు,హిందీ,ఉర్దూ,ఇంగ్లీష్ మీడియంలలో నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు.ఈ పరీక్షకు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మాత్రమే అర్హులని,రెసిడెన్షియల్ పద్ధతిలో గానీ,ప్రైవేట్ పాఠశాలల్లో గానీ చదువుకున్న విద్యార్థులు అర్హులు కారని దర్శనం భోజన్న స్పష్టం చేశారు.దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు,దివ్యాంగులైతే వికలాంగ ధ్రువీకరణ పత్రాలను సమర్పించవలసి ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తులను ప్రధానోపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌పద్ధతిలో సమర్పించాలని ఆయన సూచించారు.

# నూతన జాతీయ విధానాన్ని అసెంబ్లీలో తీర్మానించాలి



బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** నూతన జాతీయ విద్యా విధానాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయాలని బిసి విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు శనివారం కరీంనగర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ విద్యావ్యవస్థకు సంబంధించిన ఒక సమగ్ర పాలసీని 1986 నాటి పాత విద్యావిధానాన్ని భర్తీ చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి విద్య అందించి నైపుణ్యతలను పెంచడమే ప్రధాన ఉద్దేశ్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం అమలుకు నిర్ణయించిందన్నారు. దేశంలో 9 రాష్ట్రాలలో అమలులో ఉందని, తెలంగాణ ప్రభుత్వం ఏడుగురు మంది సభ్యులతో ఏర్పాటు చేసిన కమిషన్ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా, చట్టసభల్లో తీర్మాణం చేయకుండా జాప్యం చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్పోరేట్ విద్య వ్యవస్థను రద్దు చేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటి? అని ప్రశ్నించారు. కార్పోరేట్ విద్యతో పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను భారం చేస్తూ తల్లిదండ్రుల, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. కార్పోరేట్ విద్యా వ్యవస్థను రద్దు చేయకుండా విద్యార్థి ఉద్యమాన్ని మరింత ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి దుబ్బాసి ప్రణీత్, తిరుపతి, అల్లం అనిల్, ఎస్‌కె వాజిద్, సోషల్ మీడియా ఇంచార్జి సమీర్, నాగరాజు, రాజు తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీ ప్రారంభం

**ప్రజాపక్షం /హాజీపూర్ :** మండలంలోని ముల్కాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి ఆకలితో ఉండకూడదని, అల్పాహారం తినకుండానే వచ్చే పిల్లలకు ప్రభుత్వం అందించే ఈ రాగిజావా అధిక పోషక విలువలతో పాటు రక్తహీనతను నివారించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. పేద విద్యార్థుల కోసం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టుల భర్తీ

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా పర్యవేక్షణ అధికారి అవినాష్ కుమార్ అరిశె తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సిర్పూర్ టౌన్, బెజ్జూర్, కాగజ్‌నగర్, తిర్యాని, వాంకిడి, జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనస్థీషియా, గైనకాలజీ, పిడియాట్రిక్, జనరల్ మెడిసిన్, జనరల్ డ్యూటీ డాక్టర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీనికిగాను ఈనెల 11వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు చెప్పారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా హాజరుకావాలని సూచించారు. స్పెషలిస్ట్ వైద్యులకు రూ.1 లక్ష, జనరల్ డాక్టర్లకు రూ.52,351 వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడి దుర్మరణం

**ప్రజాపక్షం/ జన్నారం:** ధర్మారం, బాదంపల్లి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బీర్పూర్ గ్రామానికి చెందిన పూడూరి నరేష్ (20) అనే యువకుడు మృతి చెందాడు. బైక్ అదుపుతప్పి కాలువలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. నరేష్‌తో పాటు ప్రయాణిస్తున్న అతని స్నేహితుడు విష్ణువర్ధన్‌కు గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి నరేష్ తన అక్క ఇంటి నుంచి తిరుగు ప్రయాణంలో ఉన్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. నరేష్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల బైక్ అదుపు తప్పి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో నరేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. వెనుక కూర్చున్న విష్ణువర్ధన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతన్ని మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి పూడూరి గంగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.అనూష తెలిపారు.

## పింఛన్ల పెంపునకు ప్రభుత్వంపై పోరాడాలి

**ప్రజాపక్షం/ తాండూర్ :** పింఛన్ల పెంపునకు ప్రభుత్వంపై పింఛనుదారులు పోరాటం చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. తాండూర్‌లో జరిగిన బెల్లంపల్లి నియోజకవర్గ మహా గర్జన సన్నాహక సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంఆర్‌పిఎస్ పోరాటాల కారణంగానే పింఛను రూ.200 నుంచి రూ.1000కి పెరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా పింఛను మొత్తాన్ని రూ.4,000 వరకు పెంచుతామని హామీ ఇచ్చినా, ఇంతవరకు నెరవేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వం కాలయాపన చేస్తూ పింఛన్ దారులకు అన్యాయం చేస్తోందని ఆయన ఆరోపించారు. కుల, మతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా పోరాడితేనే ప్రభుత్వం స్పందిస్తుందని, ఈ పోరాటాలకు ఎంఆర్‌పిఎస్ అండగా ఉంటుందని మందకృష్ణ హామీ ఇచ్చారు. ఈ నెల 8న కలెక్టరేట్ ముట్టడి, 9న తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు, 21న గ్రామ పంచాయతీల ముందు ధర్నాలు, 26, 27న రహదారుల దిగ్బంధం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పింఛనుదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా రోజు రోజుకు యూరియా కష్టాలు తీవ్రం అవుతున్నాయి.గత రెండు రోజులు గా యూరియా రాకపోవడంతో శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పర్టిలైజర్ లో యూరియా పంపిణిలో రైతులు అధిక సంఖ్యలో క్యూలైన్‌లో భారీ సంఖ్యలో బారులు తీరాల్సివస్తుంది.ఏనమిది సంచులు అవసరం ఉన్న రైతులు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది ఇక్కడే వచ్చి క్యూలైన్ నిలబడి యూరియా తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పోద్దున లేచిన నుంచి యూరియా కోసమై తిరగాల్సివస్తుందని రైతులు అసహనం వ్యక్తం చేశారు.ప్రైవేట్ షాపు నుంచి బస్టాండ్ సంటర్ వరకు రైతులు మహిళా రైతులు భారీ సంఖ్యలో క్యూలైన్ కట్టడంతో పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి వేచిఉంగా పోలిస్ బందోబస్తు మధ్య యూరియా పంపిణి చేపట్టారు.ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత కోన్ని నెలల క్రీతం వర్షాలు లేక వర్షాలకు ఏడిస్తే ఇప్పుడు వర్షాలు సమృద్ధిగా కురిసినప్పటికి యూరియా కోసం పడిగాపులు కాయవలసి వస్తుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.శనివారం రోజున 420 యూరియా బస్తాలు పంపిణి చేసినట్లు ఏవో అబ్దుల్ మాలిక్ తెలిపారు.అనంతరం రైతులు గూడూరు బస్టాండ్ సంటర్ లో 365 రహదారి లో యూరియా కోసం ధర్నా రాస్తారోకొ చేపట్టారు. వెంటనే గూడూరు సిఐ చేరుకోని రైతులకు యూరియా సరఫరా వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారని వారికి సమాధానం చెప్పి వెనక్కి పంపారు.

## నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దరగాని రాములు తల్లి సోమక్క (85) శుక్రవారం సాయంత్రం మృతిచెందడం జరిగింది. శనివారం ఉదయం కడవెండి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో సోమక్క పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టి అధ్యక్షుడు బస్వ మల్లేశం, నాయకులు రవి, కవిత, రత్నాకర్‌రెడ్డి, హనుమంతు, పాషా, మహేష్, కొమురయ్య, మహేష్, బక్కాజీ, కొమురయ్య, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు, తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రాంనర్సయ్య పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 25 సేవా కార్యక్రమాలను చేపట్టారు. రూ.రెండు లక్షలతో ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్‌కి ప్రహారీగోడ నిర్మించడానికి భూమి పూజ, హాస్పిటల్ చుట్టూ మొరం పోయించి, ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార వితరణ, చైల్డ్ క్యాన్సర్, నేత్రదానంపై డాక్టర్లతో అవగాహన, డయాబెటిక్ కార్యక్రమం, పండ్లు అమ్ముకునే మహిళలకు నీడ కోసం గొడుగు, తొర్రూరు కస్తూర్బా పాఠశాలలో సౌండ్ సిస్టం, నితిన్ ఫౌండేషన్‌లో బియ్యం, నిత్యావసర సరుకులు, చెర్లపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు అఖిల్‌కు త్రివీల్ సైకిల్, పేద వ్యక్తి కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు టార్పాలిన్, సోమారంలోని గోశాలలో గోవులకు దానాతౌడు, పచ్చి గడ్డి పండ్లు, ఎల్‌వైఆర్ గార్డెన్‌లో అన్నప్రసాద వితరణ, వడ్డేకొత్తపల్లి, పోచారం పాఠశాలలో స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్‌లు, పెన్నులు, బొమ్మకల్ ఎంపీపీఎస్ పాఠశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్‌కి డ్రమ్స్, ఆర్సీ తండా పాఠశాలలో టై, బెల్టు,




బ్యాడ్జీలు, పెన్నులు, నోట్స్, కిస్టు తండాలో విద్యార్థులకు వైట్ యూనిఫామ్, షూలు, అమ్మాపురం, జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో కుర్చీలను పంపిణీ చేశారు. గురుపూజోత్సవం సందర్భంగా అమ్మాపురం పాఠశాలలో ఉపాధ్యాయులకు, తను చదువుకున్న చిన్ననాటి స్కూల్ టీచర్స్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీజీలు డాక్టర్ రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, జీఎంటీ కోఆర్డినేటర్ తుమ్మటి వెంకట్‌రెడ్డి, కోలాబరేట్ గాట్ డాక్టర్ పి.కిరణ్‌కుమార్, రీజియన్ చైర్మన్ దామెర సరేశ్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, క్లబ్ పాస్ట్ పి.రమేశ్, టి.రమేశ్, క్లబ్ జాయింట్ ఇస్ ట్రెజరర్ రమణారెడ్డి, క్లబ్ సభ్యులు నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందొద్దు

**ప్రజాపక్షం/గూడూరు:** రైతులెవ్వరు యూరియా రాదని ఆందోళన వద్దని ప్రతి ఒక్కరికీ యూరియా అందుతుందని స్పెషల్ ఆఫిసర్ శ్రీనువాస్ వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వడ్డెర గూడెంలో నీ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు హాజరై మాట్లాడుతూ ఇక నుండి యూరియాను క్లస్టర్ల



వారిగా పంపిణి చేయడం జరుగుతుందని ఏ ఒక్క రైతు యూరియా రాదనే భయం వద్దని అన్నారు.గూడూరు మండలంలోని సమీప గ్రామాల్లో ఐదు క్లస్టర్ల ఉన్నాయని ఆయా గ్రామాల వారిగా కేటాయించిన కలస్టర్లలోని మాత్రమే యూరియాను తీసుకోవాలని సూచించారు.కోంత మంది రైతులు పలు సూచనలు చేసినప్పటికి మళ్లీ మండల కేంద్రానికి వచ్చి ఆందోళన చేపడుతున్నారని రైతులు ఎవరు కూడా మండల కేంద్రానికి వచ్చి టోకెన్ కోసం కోట్టుకోవద్దని ఎందుకంటే టోకెన్ వ్యవస్థను రద్దు చేయడం జరిగిందని అన్నారు. మీ మీ సమీప గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్లస్టర్లలో ప్రతిరోజు యూరియా లోడు వస్తుందని మీరు అక్కడ తీసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతుకు యూరియా సప్లై చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహశిల్దార్ నాగబాణి ఎస్ఐ గిరిదర్‌రెడ్డి ఎంపివో సత్యనారాయణ ఏఈవోలు తదితరులు పాల్గోన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోలిసారిగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు నిర్వహణకు సూచనలు చేయడంతో గూడూరు మండలం నుండి 32 మందికి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల సహకారంతో ఎంపిక చేసి వారిని స్థానిక ఎంపిడివో కార్యాయంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయల సన్మాన నికిఅధ్యక్షతన ఎంఈఓ రవికుమార్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపివో సత్యనారయణ ఎస్టిఓ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గూడూరు మండల గిరిజన ఆదివాసి వెనుకబడిన ప్రాంతమైననందున ఉపాధ్యాయులు మరింత శ్రద్ధగా నిబద్ధతతో పనిచేసి విద్యార్తులను ప్రపంచంతో పోటిపడే వారిగా తయారు చేయా



లని ఈసంవత్సరం 10 బాసర ట్రిబుల్ ఐటి సీట్లు సాధించినందుకు అభినందిస్తూ వచ్చే సంవత్సరం ప్రతి ఉన్నత పాటశాల నుండ్ల ట్రిబుల్ ఐటి సిట్లు సాదించే విధంగా విద్యార్థులు తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. 32 మంది ఉత్తమ ఉపాధ్యాయులును ఘనంగా వాలువాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత పింగిలి శ్రీనువాస్ బోడ దూప్ సింగ్ రవిచంద్ర అంగోత్ ధర్మానాయక్ అదినారాయణ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీనివాసరావుకు నమిలిగొండ బాలకిషన్ రావు స్మారక పురస్కారం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ప్రముఖ సాహితీవేత్త నమిలిగొండ బాలకిషన్ రావు స్మారక పురస్కారాన్ని ఆయన జయంతి సెప్టెంబర్ 06 ను పురష్కరించుకొని నభారా ట్రస్ట్ ప్రతియేటా కవులు, రచయితలకు తెలంగాణ రచయితల సంఘం వరంగల్ ఆధ్వర్యంలో అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్. పాంచాలరాయి, తెరసం ప్రధాన కార్యదర్శి బిల్ల మహేందర్ తెలుపారు.

నమిలికొండ బాలకిషన్ రావు సంస్థల నిర్వాహకుడుగా, ప్రసారిక మాస పత్రిక సంపాదకుడిగా, స్వీయ కవితా సంపుటాలు రచించిన కవిగా, సాహితీ సమితి అధ్యక్షుడిగా అనేక గ్రంథాలు ముద్రించి ఆవిష్కరించిన గొప్ప వితరణ శీలి అన్నారు. పోతన పీఠానికి కార్యదర్శిగా విస్తృత కార్యక్రమాలు అందించాడని, వరంగల్ లో సాంస్కృతిక వాతావరణానికి ప్రేరణగా దాదాపు మూడు దశాబ్దాలు కార్యక్రమాలు నిర్వహించిన కార్యదక్షుడని, తను లేకపోయినా ఆయన జ్ఞాపకాలను ఆయన రచనలను ముందు తరానికి తీసుకువెళ్లి ఉద్దేశంతో నభారా ట్రస్టు ఏర్పాటు చేయబడిందనీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎన్. పాంచాలరాయ్ తెలిపారు. పురస్కారం కింద రూ. 5116/ ల నగదు, శాలువా, జ్ఞాపిక అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పొట్లపల్లి పలుకవితా సంపుటాలు ప్రకటించి చేస్తున్న సాహిత్య సేవలకు గాను ఈ సంవత్సరం ఆయనకు అవార్డుకు ఎంపికచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. త్వరలో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందజేస్తామని వారు తెలియజేశారు.

సమావేశంలో తెలంగాణ గెజిటేడ్ ఆఫీసర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, తెరసం సభ్యులు కొమురాజు రామలక్ష్మి తోపాటు నెల్లుట్ల రాంగోపాల రావు, కె.డానియల్, కిషన్ కుమార్ గౌడ్, ఈటూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## వంటేరు వజ్రమ్మకు మాజీ మంత్రి హరీష్‌రావు నివాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మూడు రోజుల క్రితం ఆనోరోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మకు రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఘనంగా నివాలర్పించారు. శనివారం జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్




గ్రామానికి చేరుకోని ఆమే చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించిన అనంతరం ప్రతాప్‌రెడ్డితో పాటు అతని సోదరులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలను పరామర్శించి తన సానుభూతి తెలియజేశారు. అలాగే ఇటీవల కాలికి గాయమై ఆసుప్రతి నుండి ఇంటికి వచ్చిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్‌ను, తిగుల్ మాజీ సర్పంచ్ అనుమాద్రి ఎల్లయ్య తల్లి మూడు రోజుల క్రితం మృతి చెందిన సమాచారం తెలుసుకున్న హరీష్‌రావు ఎల్లయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఎల్ఏ చింత ప్రభాకర్, ఎంఎల్‌సి యాదవరెడ్డి, ఎస్సీ, ఎస్టీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్పోర్ట్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హేమచలంలో ఆదివారం ఆలయం మూసివేత

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన మల్లూరు శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయం ఉపాలయాలు చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాలు మూసివేసి తిరిగి సోమవారం గ్రహణం విడినంక స్వామి వారి ఆలయం ఉప ఆలయాలు సంప్రోక్షణ జరిపి ఆలయాలు శుద్ధి చేసి ఉదయం 9గంటలకు భక్తులకు ఆలయంలో స్వామి వారి దర్శనం యధావిధిగా కొనసాగుతుంది అని ఆలయ కార్యనిర్వహణాధికారి రెవెల్లి మహేష్ ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ తెలిపారు.

**స్వామివారి సేవలో ఐటిడిఎ పిఒ**

ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ చిత్రా మిశ్రా మల్లూరు హేమచల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం దర్శించుకున్నారు ముందుగా ఆలయ ఈఓ మహేష్ పిఓ చిత్రా మీశ్రా కు స్వాగతం పలకగా ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చకులు స్వామి వారికి వారి పేరు మీద అర్చనలు చేసి స్వామి వారి విశిష్టత చింతామణి జలపాతం మహిమలు వివరించి తీర్ధ ప్రసాదాలు శేష వస్త్రలు అర్చకులు పవన్ కుమార చార్యులు అందజేశారు.

## ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏటూరు నాగారంలో 5వ తరగతిలో ప్రవేశాల కొరకు దేహదారుడ్య నైపుణ్య పరీక్షలను ఈ నెల 8, 9వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ గురుకుల పాఠశాల వరంగల్, కరీంనగర్ రీజినల్ కో ఆర్డినేటర్ డీఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు సర్టిఫికెట్లతో సంబంధిత తేదీలలో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 94416 19409 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## వస్తుసేవల పన్ను తగ్గింపు పట్ల మోదీకి పాలాభిషేకం

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** భారతదేశ ంలోని పేద మధ్యతరగితి ప్రజల నుండి వస్తేసేవల పన్ను తగ్గింపు పట్ల హుస్నాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తు శంకర్‌బాబు అధ్వర్యంలో శనివారం అక్కన్నపేట చౌరస్తాలో ప్రధాని మోడి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధాని మోడి నాయకత్వంలో దీపావళి కానుకగా చిన్న, మధ్య తరగతి ప్రజలపై వస్తుసేవల పన్ను తగ్గించడం వల్ల రైతులుకు ఎంతో మెలు కల్గిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులకు ట్రాక్టర్ విడిబాగాలు, ఎరువులు,ఆరోగ్యానికి సంబందించిన , బీమా పాలసీ , వ్యక్తిగత బీమా పాలసీలు, మందుల పై పన్నులు తగ్గింపు చేయడం పట్ల రైతులు, పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రధాని మోడి నాయకత్వంలో దేశంలోని ప్రజలకు దేశానికి ఏలాంటి కష్టలు ఉండబోవని అశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకలు నాగర్జున్, వెంకటేశ్, రాంప్రసాద్, రాజెందర్, లక్ష్మ య్య, అరున్‌కుమార్, బోప్పిశెట్టి సాయి, రవితో పాటు ప్రజలు రైతులు పాల్గోన్నారు.